సాక్షి
విశాఖపట్నం


ఆదివారం | 5 | మే | 2024







తొలివిడత చందనం
అరగదీత ప్రారంభం 8లో



'ఉత్తర'లో ఉత్తమ ప్రగతి 10లో






మమ్మల్ని ఒడ్డెక్కించిన
జెగన్‌ని మర్చిపోం..! 10లో


# విష్ణుకుమారుడి బెదిరింపులు!

- ప్రైవేటు ఉద్యోగులకు వార్నింగ్‌లు
- సంబంధిత యజమానులకు ఫోన్లు
- ప్రత్యర్థికి ఎలా మద్దతు ఇస్తారంటూ ప్రశ్నలు
- విస్తుపోతున్న ఉత్తర నియోజకవర్గ వాసులు



సాక్షి, విశాఖపట్నం: భారతీయ జనతా పార్టీ ఉత్తర నియోజకవర్గ అభ్యర్థి పెనుమత్స విష్ణుకుమార్‌రాజుకు ఓటమి భయం పట్టుకుంది. ఆ భయంతోనే ఆయన బెదిరింపులకు దిగడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ప్రైవేటు సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులు కూడా తన గెలుపు కోసమే పనిచేయాలన్న భావనతో ఆయన ఉన్నారు. అలా ఎవరైనా తన ప్రత్యర్థికి అనుకూలంగా ప్రచారం చేస్తున్నట్టు తెలిస్తే ఆయన సహించలేక పోతున్నారు. ఆయా సంస్థల యజమానులకు ఫోన్లు చేసి మరీ బెదిరింపులకు పాల్పడుతున్నారని సమాచారం. 'మీ సంస్థలో ఉద్యోగం చేస్తున్న ఫలానా వ్యక్తి నా ప్రత్యర్థికి అనుకూలంగా ప్రచారం చేస్తున్నాడని నా దృష్టికి వచ్చింది. ఆయన ప్రత్యర్థి తరఫున ప్రచారంలో పాల్గొనవద్దని చెప్పండి.. లేదంటే ఇబ్బందులు పడాల్సి వస్తుందంటూ హెచ్చరిస్తున్నారని తెలిసింది. ఇలా నగరంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో పని చేస్తున్న ఓ ఉద్యోగి యజమానికి ఫోన్ చేసి ఇలానే బెదిరింపులకు దిగడంతో సదరు యజమాని 'మా ఆస్పత్రి పని వేళలు ముగిశాక ఆయన ఏం చేసుకున్నా ఆయన వ్యక్తిగతం.. ఆయన వ్యక్తిగత వ్యవహారాల్లో జోక్యం చేసుకునే హక్కు నాకు లేదు..' అని ఖరాఖండీగా చెప్పారని సమాచారం. దీంతో చేసేది లేక విష్ణుకుమార్‌రాజు అసహనంతో ఫోన్ పెట్టేసినట్టు తెలిసింది. అలాగే రియల్ ఎస్టేట్ సంస్థలో పని చేస్తున్న మరో వ్యక్తి గురించి కూడా సంబంధిత యజమానికి ఫోన్ చేసి ఇదే తరహాలో హెచ్చరించినట్టు చెబుతున్నారు. ఆ యజమాని కూడా గట్టిగానే సమాధానం చెప్పడంతో విష్ణుకుమార్‌రాజు మిన్నకుండి పోయినట్టు భోగట్టా. ఇలా విష్ణుకుమార్‌రాజు పలువురి పట్ల దురుసుగా మాట్లాడుతున్నారని, తీవ్ర అసహనాన్ని ప్రదర్శిస్తున్నారని ఆయనతో నిత్యం ప్రచారంలో తిరిగే బీజేపీ, జనసేన, టీడీపీ నాయకులు, కార్యకర్తలు చెప్పుకుంటున్నారు.

ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థి బతిమలాడుకునో, బుజ్జగించుకునో, కాళ్లా వేళ్లాబడో ఓట్లు వేయించుకోవడం పరిపాటి. కానీ విష్ణుకుమార్‌రాజు మాత్రం అందుకు భిన్నంగా బెదిరింపులకు పాల్పడడమేమిటని ఉత్తర నియోజకవర్గ ప్రజలు విస్తుపోతున్నారు. ఓటమి భయంతోనే ఆయన ఇలా అసహనానికి గురవుతున్నారన్న అనుమానాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## వివాదాల రాజు

విష్ణుకుమార్‌రాజుకు వివాదాస్పదుడన్న పేరు సొంత పార్టీలోనే ఉంది. ఎప్పుడు ఎవరిని పొగడ్తలతో ముంచెత్తుతారో, ఎవరిని విమర్శిస్తారో ఆయనకే తెలియదన్న పేరు గడించారు. గతంలో ఏపీ విషయంలో బీజేపీ చేసిన పొరపాట్లు సరి చేసుకుంటుందని భావిస్తున్నానని, ఏపీలో జరిగే ఎన్నికల్లో ఒక్కసీటు కూడా గెలవలేమని ప్రధాని మోదీ చెప్పినట్టు పెనుమత్స పేర్కొనడం అప్పట్లో పెను దుమారాన్ని రేపింది. దీనిపై సీరియస్ అయిన బీజేపీ రాష్ట్ర నాయకత్వం ఆయనకు షోకాజ్ నోటీసు కూడా జారీ చేసినట్టు అప్పట్లో ప్రచారం జరిగింది. ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బెదిరింపులకు దిగడాన్ని ఆ పార్టీ శ్రేణులు సైతం తప్పు పడుతున్నారు. తన గెలుపు కోసం విష్ణుకుమార్‌రాజు ఏటికి ఎదురీదే పరిస్థితులున్నందునే ఆయన అసహనానికి కారణమని చెబుతున్నారు.

## 2019లో పోలైనవి 18,790 ఓట్లే..

విష్ణుకుమార్‌రాజు 2014 ఎన్నికల్లో ఉత్తర నియోజకవర్గం నుంచి బీజేపీ తరఫున గెలిచారు. ఆ తర్వాత 2019లో అదే నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. ఈ ఎన్నికల్లో ఆయనకు కేవలం 18,790 ఓట్లే పోలై నాలుగో స్థానంలో నిలిచారు. అప్పట్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి కేకే రాజుకు 65,408 ఓట్లు, జనసేన అభ్యర్థి పసుపులేటి ఉషాకిరణ్‌కు 19,139 ఓట్లు లభించాయి. ఈ లెక్కన కేకే రాజుకంటే 46,618 ఓట్లు, ఉషాకిరణ్‌కంటే 349 ఓట్లు తక్కువ వచ్చాయి.

# నేటి నుంచి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

మహారాణిపేట : పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ఆదివారం నుంచి ప్రారంభంకానుంది. ఎన్నికల నిర్వహణలో ఉండే సిబ్బంది, అధికారులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవలసి ఉంది. బ్యాలెట్ పత్రం ముద్రణ పూర్తి కావడంతో పోస్టల్ బ్యాలెట్ ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాట్లు చేశారు. మొత్తం 15 వేల మంది అధికారులు, సిబ్బంది ఎన్నికల నిర్వహణలో, మరో 3 వేల మంది పోలీసు సిబ్బంది బందోబస్తులో ఉంటారని అంచనా వేశారు. వీరితోపాటు ఎన్నికల నిర్వహణలో ఇతర సిబ్బంది కూడా ఇదే తరహాలో ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఏర్పాట్లు చేశారు. వీరంతా ఏయూలో తెలుగు, ఇంగ్లిష్ మీడియం పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఈ నెల 5 నుంచి 8వ తేదీ వరకు ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉంటుంది.

**ప్రత్యేక బస్సుల ఏర్పాటు :** ఉద్యోగులను శిక్షణ శిబిరాల నుంచి ఫెసిలిటేషన్ కేంద్రాలకు తీసుకెళ్లేందుకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. ఆయా కేంద్రాల వద్ద ఎక్కడకు వెళ్లాలి.. ఎక్కడ ఓటు వేయాలి అనే అంశాలను తెలుపుతూ ఏయూ పాఠశాల వద్ద సైన్ బోర్డులు ఏర్పాటు చేశారు. ఫెసిలిటేషన్ కేంద్రాలకు చేరుకున్న ఉద్యోగులకు సమాచారం అందించేందుకు హెల్పర్లను కూడా నియమించారు.



ఎన్నికల ప్రధాన అధికారి ముకేష్ కుమార్ మీనాకు ఏర్పాట్ల గురించి వివరిస్తున్న ఏడీసీ విశ్వనాథన్

**పోలీస్ అధికారులు, సిబ్బంది ఓటింగ్ వివరాలు**

- ఈనెల 7, 8 తేదీల్లో పోలీసులు, దాని అన్ని అనుబంధ విభాగాల(ప్రభుత్వ రైల్వే పోలీసు, విజిలెన్స్, సీఐడీ, ఎస్ఈబీ, మెరైన్, జైళ్ల)అధికారులు, సిబ్బంది.
- ఈ నెల 5 నుంచి 8 వరకు ఇతర జిల్లాలకు చెందిన గ్రేహౌండ్స్ పోలీసులు, 7, 8 తేదీల్లో విశాఖ జిల్లాకు చెందినవారు.
- 5 నుంచి 8వ తేదీ వరకు 16వ బెటాలియన్ సిబ్బంది
- ఈనెల 5 నుంచి 8 ఇతర జిల్లాలకు చెందిన ప్రజా రవాణా శాఖ అధికారులు, సిబ్బంది, ఈనెల 5, 6 తేదీల్లో విశాఖ జిల్లాకు చెందినవారు.

| నియోజకవర్గం | పోలింగ్ ఓటింగ్ కేంద్రం |
| --- | --- |
| భీమిలి | ఏయూ ప్రైమరీ స్కూల్ మొదటి అంతస్తు క్లాస్ రూమ్ 7 నుంచి 12 వరకు |
| తూర్పు | ఏయూ హైస్కూల్ గ్రౌండ్ ఫ్లోర్ క్లాస్ రూమ్ 1 నుంచి 7 వరకు |
| దక్షిణ | ఏయూ ఇంగ్లిష్ మీడియం స్కూల్ గ్రౌండ్ ఫ్లోర్ స్టాఫ్ రూమ్, క్లాస్ రూమ్ 2,3,4, ఎంట్రన్స్ హాల్, రూమ్ నెంబరు 11 |
| ఉత్తర | ఏయూ ప్రైమరీ స్కూల్ గ్రౌండ్ ఫ్లోర్ రూమ్ నెంబరు 1,3,4,5,6, ఆఫీసు రూమ్ |
| పశ్చిమ | ఏయూ ఇంగ్లిష్ మీడియం స్కూల్ గ్రౌండ్ ఫ్లోర్ మొదటి అంతస్తు, ఎంట్రన్స్ హాలు, స్టాఫ్ రూమ్, 2వ తరగతి(ఎ), (బి), ఖాళీగది, |
| గాజువాక | ఏయూ ఇంగ్లిష్ మీడియం స్కూల్ గ్రౌండ్ ఫ్లోర్‌లో ఆఫీసు రూమ్, క్లాస్ రూమ్ 3,6,8,9, మీటింగ్ హాల్ |
| పెందుర్తి | ఏయూ ఇంగ్లిష్ మీడియం స్కూల్ మొదటి అంతస్తు, ఫ్యాకల్టీ రూమ్, 3, 4, 5 |

# ఎన్నికల ప్రచారంలో ఏయూ ప్రొఫెసర్

- టీడీపీ అభ్యర్థి పల్లా శ్రీనివాస్ సతీమణి లావణ్యదేవి ప్రచారం
- ఆమె ఏయూలో కంప్యూటర్ సైన్స్ విభాగంలో ప్రొఫెసర్
- తన భర్తను గెలిపించాలని టీడీపీ తరఫున ఓటర్లకు అభ్యర్థన



ఎన్నికల ప్రచారం పాల్గొన్న గాజువాక టీడీపీ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు సతీమణి ఏయూ కంప్యూటర్ సైన్స్ ప్రొఫెసర్ లావణ్యదేవి

విశాఖ సిటీ: ఆమె ఆంధ్రా యూనివర్సిటీలో కంప్యూటర్ సైన్స్ విభాగంలో ప్రొఫెసర్. కానీ నిబంధనలకు విరుద్ధంగా గాజువాకలో టీడీపీ ఎన్నికల ప్రచారంలో రోడ్డెక్కారు. ఇంటింటికీ తిరుగుతూ టీడీపీని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. ఒక ప్రొఫెసర్ అయి ఉండి బహిరంగంగానే ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం విశేషం. ఆమె ఎవరో కాదు.. గాజువాక అసెంబ్లీ నియోజకవర్గం టీడీపీ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు సతీమణి పి.లావణ్యదేవి. గాజువాకలో గెలుపు కోసం పల్లా తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఒకవైపు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. రెండు నెలల క్రితం వరకు ధీమాతో ఉన్న పల్లా శ్రీనివాసరావుకు.. మంత్రి గుడివాడ అమర్‌నాథ్ గాజువాక నుంచి పోటీకి దిగడంతో చెమటలు పడుతున్నాయి. గుడివాడ అమర్ ప్రతి ఒక్కరినీ కలుపుకుంటూ విస్తృతంగా పర్యటిస్తూ నియోజకవర్గాన్ని చుట్టేస్తున్నారు. దీంతో ప్రచారంలో వెనుకబడిన పల్లా తన కుటుంబ సభ్యులను అందరినీ ప్రచారంలోకి దింపారు. ఇందులో అతని సతీమణి ఏయూలో ప్రొఫెసర్ అయిన పి.లావణ్యదేవి కూడా ఉన్నారు.

ఎన్నికల నియమావళి ప్రకారం ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నికల ప్రచారంలో పాల్గొనకూడదు. కనీసం ప్రభుత్వ కార్యాలయాల్లో అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులు సైతం రాజకీయ పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉండాల్సి ఉంది. అయినప్పటికీ పల్లా సతీమణి లావణ్య మాత్రం గాజువాకలో బహిరంగంగానే ప్రచారంలో పాల్గొంటున్నారు. తన భర్తను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. దీనిపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేయనున్నారు.

# గంటా కాపు కాదు.. కాపుల ద్రోహి

- పోటీ చేసే చోట ప్రజలకు అందుబాటులో ఉండడు
- 'ఉత్తర'లో గెలిపించి తప్పు చేశాం..
- కాపులకు వైఎస్సార్‌సీపీ 18 శాతం సీట్ల కేటాయింపుపై హర్షం
- రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ గెలుపు కోసం కృషి
- కాపునాడు విశాఖ జిల్లా అధ్యక్షుడు తోట రాజీవ్



సమావేశంలో కాపునాడు జిల్లా అధ్యక్షుడు తోట రాజీవ్, విశాఖ జిల్లా కాపునాడు నాయకులు

మధురవాడ : గంటా శ్రీనివాసరావు కాపు కాదని.. కాపుల ద్రోహి అని.. కుల ధ్రువీకరణ సర్టిఫికెట్ తీసుకొచ్చి కాపునని నిరూపించుకోగలరా? అని కాపునాడు విశాఖ జిల్లా నాయకులు సవాల్ విసిరారు. పీఎం పాలెం క్రికెట్ స్టేడియం వద్ద గల శ్రీ కన్వెన్షన్ సెంటర్‌లో కాపునాడు విశాఖ జిల్లా అధ్యక్షుడు తోట రాజీవ్, నాయకులు శనివారం మీడియాతో మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి బీసీలకు అన్ని రంగాల్లో పెద్ద పీట వేశారని, ఈ ఎన్నికల్లో కాపులకు 18 శాతం సీట్లు కేటాయించి రాజ్యాధికారం దిశగా ముందుకు నడిపిస్తున్నారని పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ కాపులకు 31 అసెంబ్లీ, 5 ఎంపీ సీట్లు కేటాయించగా.. టీడీపీ కేవలం 12 సీట్లు మాత్రమే ఇచ్చిందని తెలిపారు. దీనిని బట్టి చంద్రబాబుకు కాపులు మీద ఎంత ప్రేమ ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. అందుకే తాము ఈ ఎన్నికల్లో ఏ పార్టీ కాపులకు ఎక్కువ సీట్లు కేటాయిస్తే ఆ పార్టీకే మద్దతు తెలపాలని నిర్ణయం తీసుకుని... వైఎస్సార్ సీపీకి మద్దతు తెలిపామన్నారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థుల గెలుపు కోసం రాష్ట్ర వ్యాప్తంగా కృషి చేస్తామన్నారు. విద్యావేత్త, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే ముత్తంశెట్టి శ్రీనివాసరావును భీమిలి ఎమ్మెల్యేగా, తూర్పు కాపు మహిళ, ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు పొందిన బొత్స ఝాన్సీలక్ష్మిని విశాఖ ఎంపీగా, గాజువాక ఎమ్మెల్యేగా గుడివాడ అమర్‌నాథ్‌ను గెలిపించుకుంటామన్నారు. వీరి గెలుపుతో విశాఖ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు.

**చిరంజీవిని మోసం చేసింది గంటానే..**

ప్రజారాజ్యం పార్టీలో చిరంజీవికి తీరని ద్రోహం చేసింది గంటా శ్రీనివాసరావు అని జనసేన నాయకుడు పవన్‌కల్యాణ్ పలుమార్లు ఆరోపించారని తోట రాజీవ్ అన్నారు. చంద్రబాబు తనకు, తన కుమారుడు లోకేష్‌కు గత ఐదేళ్లలో చేసిన అవమానాలు మరిచిపోయి కేవలం డబ్బు కోసం గంటాకు టికెట్ అమ్ముకోవడం బాధాకరమన్నారు. కాపుల ద్రోహి, భూ కబ్జాలు చేసే వ్యక్తి గంటా అని తోట రాజీవ్ ఘాటుగా విమర్శించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులను మండలాలు, వార్డులు ఇన్‌చార్జులుగా నియమించి వాడుకుంటున్నాడన్నారు. అతడిని ఉత్తర నియోజకవర్గంలో గెలిపించి తప్పు చేశామన్నారు.

**కాపు అని గంటా నిరూపించుకోవాలి**

రాష్ట్ర కాపునాడు గౌరవ సలహాదారు, ఏపీ రియల్ ఎస్టేట్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు లంకా మోహన్‌రావు మాట్లాడుతూ గంటా శ్రీనివాసరావు అసలు కాపు కాదని, అతడు కుల ధ్రువీకరణ సర్టిఫికెట్ చూపించి కాపుగా నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని ఎంతో మంది వద్ద డబ్బులు తీసుకుని యువతను ఇబ్బంది పెట్టాడన్నారు. ఆయన భూ కబ్జాల వల్లే సిట్ వచ్చిందని, ఇద్దరు తహసీల్దార్లు జైలుకు వెళ్లారన్నారు. గంటాతో బహిరంగ చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. ఇటీవల వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ ఆనందపురం మాజీ మండల అధ్యక్షుడు బొద్దాపు శ్రీనివాస్ మాట్లాడుతూ గంటా పాలన అంతా అతని కుటుంబ సభ్యులకు కాంట్రాక్టులు ఇప్పించుకుని, దోచుకోవడానికే సరిపోయిందన్నారు. తాము శొంత్యాంలో పాఠశాల భవనం కాంట్రాక్ట్ తీసుకుని నిర్మిస్తే బిల్లు రానీయకుండా గంటా చేశారన్నారు. సమావేశంలో కాపు సంఘం నాయకులు వంకాయల మారుతీ ప్రసాద్, పతివాడ శ్రీనివాస్, అల్లాడ వెంకటరావు, అల్లాడ లింగేశ్వరరావు, దేవరపు శ్రీనివాసరావు, ఆదాల సురేష్, వి.పెదబాబు, జి.వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

## భీమిలికి గంటా అవసరం లేదు

గంటా అవసరం లేదని భీమిలి ప్రజలు అంటున్నారని, పవన్ కల్యాణ్‌ను కూడా పలుమార్లు తిట్టాడని, ఇలాంటి వ్యక్తికి టీడీపీ ఎంత తీసుకుని టికెట్ ఇచ్చిందని ప్రశ్నించారు. నోటి కాడ కూడు లాక్కోవడం గంటా నైజమన్నారు. గతంలో ఓట్ల కోసం అనుమతులు లేకుండా మంత్రి పదవిని దుర్వినియోగం చేసి కాపు భవనానికి శంకుస్థాపన చేయడం కుల ద్రోహమే అవుతుందన్నారు. అవినీతి, నిర్లక్ష్యాన్ని కప్పిపుచ్చుకునేందుకే ప్రతీ ఎన్నికకూ నియోజకవర్గం మారుస్తుంటాడని విమర్శించారు. అతడు పోటీ చేసిన ప్రాంతంలో కొన్ని వేల కోట్ల రూపాయల విలువ చేసే వివాదాస్పద భూములు ఆక్రమించిన సంస్థలు గంటా శ్రీనివాసరావుకి బాసటగా నిలిచి ఎన్నికల్లో డబ్బులు పెట్టుబడి పెట్టడానికి ముందుకు రావడం వాస్తవమన్నారు. ఇటీవలే టీడీపీ ఆనందపురం మండల ప్రెసిడెంట్ పదవికి రాజీనామా చేసిన బొద్దాపు శ్రీను పొందుపరిచిన కారణాలే సాక్ష్యమన్నారు.

## • 'కూటమి' కక్కిన విషం..

# అవ్వాతాతలకు శాపం

- పింఛన్ డబ్బుల కోసం బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు
- మండుటెండలో అవస్థలు పడుతున్న వృద్ధులు
- చంద్రబాబుపై మండిపడుతున్న లబ్ధిదారులు



శ్రీహరిపురం ఎస్‌బీఐ కేంద్రం వద్ద బారులుదీరిన పింఛన్ లబ్ధిదారులు

రెండు నెలల కిందటి వరకు ఒకటో తేదీ వస్తే అవ్వాతాతలకు పండగ వచ్చినట్టుండేది. వలంటీర్ ఇంటికి వచ్చి ఆత్మీయంగా పలకరించి.. చేతికి పింఛన్ సొమ్ము అందజేయగానే వారి మోముల్లో సంతోషం కనిపించేది. ఎవరిపై ఆధారపడాల్సిన అవసరం లేకుండా ఆ డబ్బులతో తమ అవసరాలు తీర్చుకునేవారు. ఇలా సాఫీగా సాగిపోతున్న వారి జీవితాలను చంద్రబాబు కష్టాల కడలిలోకి నెట్టేశారు. పింఛన్ నగదు కోసం బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన దుస్థితికి తీసుకొచ్చారు. మండే ఎండల్లో తిరగలేక ప్రాణం పోయేలా ఉందని అవ్వాతాతలు వాపోతున్నారు. చంద్రబాబు ఇంతలా తమపై కక్షగట్టడం ధర్మం కాదని.. తమ ఉసురు తప్పక తగులుతుందని శాపనార్థాలు పెడుతున్నారు.

– సాక్షి నెట్‌వర్క్

### డబ్బులు తీసేందుకు అవస్థలు పడ్డా..



ప్రతి నెలా ఒకటో తేదీన వలంటీర్ వచ్చి పింఛన్ అందజేసేవారు. చంద్రబాబు పగతో మూడు రోజులుగా బ్యాంక్ చుట్టూ తిరుగుతున్నా. ఆరేళ్ల కిందట ఖాతా తెరిచేందుకు బ్యాంక్‌కు వెళ్లాను. మళ్లీ ఇప్పుడే వెళ్లా. డబ్బులు తీసేందుకు అవస్థలు పడ్డా. డబ్బులు తీసే కాగితం నింపడానికి పలువురిని వేడుకోవాల్సి వచ్చింది. చంద్రబాబుకి మా ఉసురు తగలకపోదు.

– ఎం.నాయుడు, వృద్ధుడు, కంచరపాలెం

### చంద్రబాబుకు తగిన బుద్ధి చెప్పాలి



నా వయసు 80 ఏళ్లు. ఈ వయసులో బ్యాంక్‌కు వెళ్లి.. క్యూలో నిల్చొని ఎలా పింఛన్ డబ్బులు తీసుకోగలను. ఇంటికి వచ్చి పింఛన్ ఇచ్చే వలంటీర్లను చంద్రబాబు కక్ష కట్టి ఆపించేశాడు. పింఛన్ కోసం ఈ ఎండాలో వెళ్తే తిరిగి ఇంటికి వస్తానో లేదో కూడా తెలియదు. మాలాంటి వృద్ధులను ఇబ్బందులు పెడుతున్న చంద్రబాబుకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలి.

– అప్పుల నర్సమ్మ, రామ్‌నగర్

### మంచం పట్టాను.. బ్యాంకుకు వెళ్లలేను



వృద్ధాప్యం, అనారోగ్యంతో మంచంపైనే ఉంటున్నాను. ఈ నెల పింఛన్ డబ్బులు బ్యాంకులో వేశారు. అక్కడికి వెళ్లి డబ్బులు తీసుకోలేని పరిస్థితి నాది. మందులకు డబ్బులు అవసరం. నా కూతురు బ్యాంకుకు వెళ్లింది. నేనుంటే గాని డబ్బులు ఇవ్వమని అంటున్నారు. ఏం చేయాలో అర్థం కావడం లేదు. ప్రతి నెలా ఇంటికి వచ్చి వలంటీర్ పింఛన్ సొమ్ము చేతిలో పెట్టేవాడు. మంచం దిగకుండా పెన్షన్ అందుకునే దాన్ని. మాయదారి చంద్రబాబు చేసిన పనితో నాలాంటి వారికి ఇబ్బంది వచ్చింది. ఈ పరిస్థితి ఎన్నాళ్లో తెలియడం లేదు.

– కోరంగి చిన్నమ్మలు, రాజేంద్రనగర్, సీతంపేట

### అటూ ఇటూ తిప్పుతున్నారు



నా పింఛన్ డబ్బులు బ్యాంకు ఖాతాలో పడ్డాయని సచివాలయ సిబ్బంది తెలిపారు. బ్యాంక్‌కు వెళితే ఖాతా లేదని అక్కడి సిబ్బంది చెబుతున్నారు. మూడు రోజులుగా బ్యాంకుకు, సచివాయాలనికి తిరుగుతున్నా పింఛన్ మాత్రం చేతికి రాలేదు. జగన్ బాబు వలంటీర్‌తో చక్కగా ఇంటికే పింఛన్ పంపించారు. రెండు నెలలుగా వలంటీర్ రావడం లేదు. ఈ నెల ఖర్చులు ఎలాగో అర్థం కావడం లేదు. ఎన్నికలు ఎప్పుడు పూర్తవుతాయో.. మా కష్టాలు ఎప్పుడు తీరుతాయో?

– మహాదాస్యం జయలక్ష్మి, నారాయణవీధి

### ఈ వయసులో మాకెన్ని కష్టాలో..



ప్రతి నెలా ఒకటో తారీఖున మా తలుపు కొట్టి పింఛన్ ఇచ్చేవారు. కానీ రెండు నెలలుగా పింఛన్ కోసం ఎన్నో ఇబ్బందులు పడుతున్నాం. ఈ నెల పింఛన్ డబ్బులు శనివారం బ్యాంకులో పడ్డాయని చెప్పారు. నేను మంచం మీద నుంచి లేవలేను. పింఛన్ డబ్బులు కావాలంటే బ్యాంక్‌కు రమ్మంటున్నారు. ఈ వయసులో మాకెన్ని కష్టాలో.. మళ్లీ మా బిడ్డ జగన్ రావాలి. మా కష్టాలు తీరాలి. చంద్రబాబుకు మా ఉసురు తగులుతుంది.

– దమరసింగి కాంతమ్మ, ఏఎస్ఆర్ నగర్, 45వ వార్డు



లఘునాటిక ప్రదర్శిస్తున్న విద్యార్థులు

# జనహితం కోరి ఓటెయ్యండి

- తీర్పు సిరా చుక్కతో రాయాలి
- నినదించిన ఏయూ విద్యార్థులు

ఏయూ క్యాంపస్: జనహితం కోరి ఓటెయ్యాలని ఏయూ విద్యార్థులు నినదించారు. శతశాతం ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరుతూ ఏయూ జాతీయ సేవా పథకం వలంటీర్లు, స్వీప్ సంయుక్తంగా సిరిపురం కూడలిలో అవగాహన కార్యక్రమం నిర్వహించాయి. ముందుగా ఫొటో బూత్‌ని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్‌స్టీఫెన్ ప్రారంభించి, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఓటు ఆవశ్యకత, విలువను తెలియజేస్తూ విద్యార్థులు లఘు నాటికను ప్రదర్శించారు. ఓటరు చైతన్యం పెంచే సందేశంతో ఫ్లాష్‌మాబ్, మానవహారం నిర్వహించారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని పెద్ద సంఖ్యలో నగరవాసులు ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు ఆచార్య నరసింహారావు, టి.శోభశ్రీ, కె.సీతామాణిక్యం, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఆచార్య ఎస్.హరనాథ్, డాక్టర్ పల్లవి, ఆచార్య రాజ్యలక్ష్మి, ఆచార్య నాగభూషణం, ఆచార్య చంద్రకళ, స్వీప్ సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులతో ఓటరు ప్రతిజ్ఞ చేయిస్తున్న రిజిస్ట్రార్ జేమ్స్ స్టీఫెన్



**FORM NO.14**
**(See Regulation 33(2))**

**OFFICE OF THE RECOVERY OFFICER-II**
## DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Sri Narayana Bhawan, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

**DEMAND NOTICE**

(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)

**R.P. No.648 of 2018 in OA No.826 of 2017**

**Indian Overseas Bank, Bhimavaram Branch, Bhimavaram**
**Versus**
**Mr. Mudunuri Ravi Venkata Rajeswara Varma & Others**

To
(CDR-1) **Mr. Mudunuri Ravi Venkata Rajeswara Varma**, S/o. Venkata Narayana Raju, D.No.2-182/1, Jagannadhapuram, Mogalthuru Mandal, West Godavari District.
(CDR-2) **Mr. Kamella Seetharama Raju**, S/o.Krishna Murthy Raju, H.No.9-98, Lakshmipuram, Papayyarajupalem, Ward No.70, Visakhapatnam.
(CDR-3) **Mr. Kamella Bangar Raju**, S/o.Late Krishnam Raju, H.No.3-45, Sujatha Nagar, Ward No.70, Visakhapatnam.
(CDR-4) **Mrs.Mudunuru Jagadamba**, W/o.Ravi Venkata Rajeswara Varma, D.No.2-182/1, Jagannadhapuram, Mogalthuru Mandal, West Godavari District.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, Debts Recovery Tribunal, Vishakhapatnam in **OA/826/2017** an amount of **Rs.1,17,51,488/-** (Rupees One Crore Seventeen Lakhs Fifty One Thousands Four Hundred Eighty Eight only) due under the following loan accounts and defendants viz., for FT KCC AC.No.1150 loan the defendants 1,2 & 3 to pay an amount of Rs.80,73,274/- with interest 12% p.a with monthly rests & for housing loan the defendants 1 & 4 to pay an amount of Rs.20,96,584/- with interest @ 8.5% p.a with half yearly rests. for FT KCC AC.No.1237 loan the defendant 1 to pay an amount of Rs. 15,81,630/- with interest @12% p.a interest with monthly rests half yearly rests w.e.f. 31/08/2017 till realization and costs has become due against you (Jointly and severally/ Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **29/05/2024** at **10:30** a.m. for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay.
(a) such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
(b) all costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount due.

**Given under my hand and the seal of the Tribunal, on this date: 06/12/2023**
**(B.N.S.V.S.K. Bangarraju) Recovery Officer**

# క్రైస్తవులకు అండగా నిలిచింది వైఎస్సార్‌సీపీయే



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ, చిత్రంలో ఎంవీవీ సత్యనారాయణ

- ఆత్మీయ సమావేశంలో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బొత్స ఝాన్సీ, ఎంవీవీ

ఎంవీపీ కాలనీ: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం క్రైస్తవులకు అన్నివేళలా సముచిత స్థానం కల్పించి అండగా నిలిచిందని వైఎస్సార్‌సీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ, తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ అన్నారు. నగరంలోని క్రైస్తవ సేవకులతో వైఎస్సార్‌సీపీ ఆత్మీయ సమావేశం వెంకోజీపాలెంలోని సీఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో శనివారం రాత్రి జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాస్టర్లకు భృతితో పాటు క్రైస్తవులకు అన్నింటా సపోర్టుగా నిలిచారన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి క్రైస్తవులంతా మద్దతుగా నిలవాలని కోరారు. అనంతరం బొత్స ఝాన్సీ, ఎంవీవీలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ సెల్ చైర్మన్ జాన్ వెస్లీ, పార్టీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి పీవీ నారాయణ, ఎస్సీ విభాగం జోనల్ ఇన్‌చార్జి అల్లంపల్లి రాజబాబు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బోని శివరామకృష్ణ, మహిళా విభాగం అధ్యక్షురాలు కృపాజ్యోతి, తదితరులు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన నగరానికి చెందిన క్రైస్తవ సేవకులు ప్రతినిధులు

# తొలివిడత చందనం అరగదీత ప్రారంభం

- సింహగిరిపై శాస్త్రోక్తంగా పూజలు

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి ఆలయంలో తొలివిడత చందనం అరగదీత శనివారం శాస్త్రోక్తంగా ప్రారంభమైంది. ఈ నెల 10న వైశాఖ శుద్ధ తదియ రోజు జరిగే అప్పన్న చందనోత్సవం (నిజరూప దర్శనం) అనంతరం ఆ రోజు రాత్రి స్వామికి తొలివిడత సమర్పించాల్సిన మూడు మణుగుల పచ్చి చందనాన్ని (120 కిలోలు) సమకూర్చేందుకు ఈ కార్యక్రమం చేపట్టారు. ఏకాదశిని పురస్కరించుకుని శనివారం ఉదయం 7 గంటల నుంచి దేవస్థానం అర్చకులు సంప్రదాయబద్ధంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. తొలుత బేడా మండపంలోని భాండాగారం వద్ద తొలి చందనం చెక్కను ఉంచి పూజలు చేసిన అనంతరం చందనం చెక్కతో ఆలయ ప్రధానార్చకుడు గొడవర్తి శ్రీనివాసాచార్యులు బేడా ప్రదక్షిణ చేశారు. అనంతరం చందనం చెక్కను ముందుగా శ్రీనివాసాచార్యులు, అనంతరం ఆలయ ప్రధానార్చకుడు-2 ఇరగవరపు రమణాచార్యులు, స్థానాచార్యులు టి.పి.రాజగోపాల్, దేవస్థానం ఈవో ఎస్.శ్రీనివాసమూర్తి, పురోహిత్ అలంకారికరి సీతారామాచార్యులు అరగదీసి, ఆ చందనాన్ని స్వామివారి మూలవిరాట్‌కు సమర్పించారు. తదుపరి 20 మంది నాల్గో తరగతి సిబ్బంది చందనం అరగదీతను ప్రారంభించారు. దేవస్థానం మాజీ ట్రస్ట్‌బోర్డు సభ్యుడు గంట్ల శ్రీనుబాబు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ ఏఈవో ఆనంద్‌కుమార్, సూపరింటెండెంట్ వెంకటరమణ, పాలూరి నరసింగరావు ఏర్పాట్లు పర్యవేక్షించారు. రెండో ఏడాది తొలి చందనాన్ని అరగదీసే అవకాశం సింహాచలం దేవస్థానం ప్రధానార్చ గొడవర్తి శ్రీనివాసాచార్యులకు దక్కింది.



తొలిచందనం చెక్కతో ఆలయ బేడా ప్రదక్షిణ చేస్తున్న ప్రధానార్చకుడు శ్రీనివాసాచార్యులు, చిత్రంలో దేవస్థానం ఈవో ఎస్.శ్రీనివాసమూర్తి తదితరులు

## ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ (భారత ప్రభుత్వరంగ సంస్థ)

ప్రాంతీయ కార్యాలయం, డోర్ నెం.48-14-111, శ్రీనిత్య కాంప్లెక్స్, విశాఖపట్నం, ఫోన్: 0891-2567546

**స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లో రూలు 8 (6) ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన.

[illegible]

**ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, అసెట్ రికవరి మేనేజ్‌మెంట్ బ్రాంచ్, విశాఖపట్నం**
డోర్ నెం.48-14-111, శ్రీనిత్య కాంప్లెక్స్, విశాఖపట్నం-530013, ఫోన్: 0891-2567546, ఇ-మెయిల్: iob2579@iob.in

**ఇ-వేలం తేది & సమయం: 22.05.2024, ఉ॥ 10.30 గం.ల నుండి మ॥ 12.30 గం.ల వరకు**
(అమ్మకం ముగిసేవరకు ప్రతి 10 నిముషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)
ఇ-వేలం ప్లాట్‌ఫాం: https://www.mstcecommerce.com/auctionhome/ibapi
ధరావత్తు సొమ్ము సమర్పించుటకు ఆఖరు తేది: 21.05.2024, సా॥ 4.00 గం.లలోపు

1. రుణగ్రహీత(లు)/హామీదారు(లు)/తనఖాదారు(లు): 1. M/s శ్రీ [illegible] ... బకాయి మొత్తం: తేది. 30.04.2024 నాటికి బకాయి రూ. 1,83,59,698.45/- [illegible]
అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు [illegible] ... డాక్యుమెంట్ నెం.3194/2002, తేది.23.08.2002 ... [illegible] ... సర్వే నెం. 153/2 ... ఎ. 0.87 సెంట్లు లేదా 4210.80 చ॥గ॥ ... [illegible]
రిజర్వు ధర: రూ. 67,72,000/- ధరావత్తు సొమ్ము: రూ. 6,77,200/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 50,000/-

**ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, గాజువాక బ్రాంచ్, విశాఖపట్నం**
డోర్ నెం.7-14-30, పల్లా కాంప్లెక్స్, పాత గాజువాక-530026, విశాఖపట్నం. ఫోన్: 0891-2759332, ఇ-మెయిల్: iob1548@iob.in

**ఇ-వేలం తేది & సమయం: 30.05.2024, ఉ॥ 11.00 గం.ల నుండి మ॥ 12.00 గం.ల వరకు**
(అమ్మకం ముగిసేవరకు ప్రతి 10 నిముషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)
ఇ-వేలం ప్లాట్‌ఫాం: https://www.mstcecommerce.com/auctionhome/ibapi
ధరావత్తు సొమ్ము సమర్పించుటకు ఆఖరు తేది: 29.05.2024, సా॥ 4.00 గం.లలోపు

2. రుణగ్రహీత(లు)/హామీదారు(లు)/తనఖాదారు(లు): [illegible] ... బకాయి మొత్తం: తేది. 08.01.2024 నాటికి రూ. 22,59,147.92/- [illegible]
అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు
[illegible] ... ఫ్లాట్ నెం.201 ... [illegible]
రిజర్వు ధర: రూ. 23,24,000/- ధరావత్తు సొమ్ము: రూ.2,32,400/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 25,000/-

**ఇ-వేలం తేది & సమయం: 12.06.2024, ఉ॥ 11.00 గం.ల నుండి మ॥ 12.00 గం.ల వరకు**
(అమ్మకం ముగిసేవరకు ప్రతి 10 నిముషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)
ఇ-వేలం ప్లాట్‌ఫాం: https://www.mstcecommerce.com/auctionhome/ibapi
ధరావత్తు సొమ్ము సమర్పించుటకు ఆఖరు తేది: 11.06.2024, సా॥ 4.00 గం.లలోపు

3. రుణగ్రహీత(లు)/హామీదారు(లు)/తనఖాదారు(లు): [illegible] ... బకాయి మొత్తం: తేది. 22.02.2024 నాటికి రూ. 16,41,988.01/- [illegible]
అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు
[illegible] ... MIG-IIA/222 ... [illegible] ... MIG-IIA/223 ... MIG IIA/221 ... MIG IIA/207.
రిజర్వు ధర: రూ. 69,09,000/- ధరావత్తు సొమ్ము: రూ.6,90,900/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 25,000/-

[illegible]

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్‌లో సర్ఫింగ్ చేయగలరు https://www.iob.in/e-Auctions.aspx, https://www.publishtenders.gov.in https://www.iob.in, https://www.mstcecommerce.com/auctionhome/ibapi, https://ibapi.in/sale info login.aspx లింక్‌ను లాగిన్ చేయండి.

తేది : 02.05.2024, స్థలం: విశాఖపట్నం | సం/- అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

# సండే క్లాసిఫైడ్స్ | సాక్షి

**Education**

■ Paramedical Science and Nursing Courses Admission open now Praveen Institute of Paramedical & sciences. Please Contact : M/s. S.R.Hospital, Near Rythu Bazar, Gopalapatnam, Vizag. Call : Mr. T.Srinivas, General Manager. Ph : 82979 52222 [V- 2507]

■ One Sitting : 10th, 12th, B.A, B.Com, B.Sc, M.A, M.Com, M.Sc, B.Ed, BBA, BCA, MBA, MCA, Nursing, Pharmacy, LLB, B.Tech, M.Tech, From Recog Board, University in INDIA (For Discon / Backlog Students) - 94946 15124 & 94905 39137 [R-440]

**HOME TUTIONS**

■ S.S.Home Tuitions. KG to PG, SSC / CBSE / ICSE, Inter (IIT / NEET / EAMCET, +1, +2), Diploma & B.Tech (All Bran.) Want M/F. Cont : 77998 85853, 83093 58985 [V- 6464]

**Real Estate**

**FLAT FOR SALE**

■ Sattivanipalem, Vizag New Gated Community Flats 2BHK Flat 32 Lacs and 3BHK Flat 50 Lacs 865/970/1040/1375 Sft. Club House, Swimming Pool, Car Parking, Ready to occupy from may 2024 onwards for 3900/- Sft. (Negotiable) (Rates may hike after Elections) Phone/WhatsApp : 90300 84099 [V- 2496]

■ 1450 Sft. East & West Facing Flats for sale in Akkayyapalem Near Maharani Parlour, Vizag - 16. Ph : 90307 77737, 88859 26926 [V- 2502]

■ Flat for Sale 2 BHK N/F, 2nd Floor F-2, Car Parking (1000 Sft.) behind spencers Srinagar, Gajuwaka, Raviputra castle. Cont : 99485 13173, 87908 22678 [V- 786905]

■ 3BHK 1370 Sft. Fully Furnished North Facing Flat for sale at Bakkannapalem D.Mart, Madhurawada. Cost : 60 Lakhs. Ph : 93913 46637 [V- 2517]

**FLATS FOR SALE**
Gated Community, 2 BHK, 1225 Sft. & 1110 Sft., NEW FLATS, Vaisakhi Skyline, Yandada, Vizag with ATTRACTIVE PRICE
8184815118
8520957200

**NEW FLATS FOR SALE**
MIDHILAPURI VUDA COLONY, in Road Opposite to ICICI Bank
MADHURAWADA
SESHADRI SADAN
2BHK - 1100 SFT - EAST FACE
3BHK - 1515 SFT - NORTH FACE
3BHK - 1420 SFT - SOUTH FACE
Rs. 4800 PER SFT.
88228 82828, 63026 48069

**LUXURY FLATS FOR SALE**
EAST FACING, 1750 Sft
2nd Bus Stop, Near Nookalamma Temple, P.M. Palem, Vizag.
Under construction.
93933 89389

■ 3BHK 2200 Sft. 100 Sq.Yds. East Facing, Two Car Parkings @ KRM Colony, Seethammadhara, VSP. Price : 95 Lacs. Ph : 98484 30243 [V- 1549]

■ 1065 sft, 1125 sft 2BHK PM palem Last bus stop 1495 sft Gayatri College, Backgate Cont. 9440129192, 9908718999 [C-718473]

■ 23 Lakhs 2 BHK New flats N/S facing, 60 feet wide road North Facing Madhurawada, Nearer to Midhilapuri VUDA Colony & High way. Ph : 94413 39791, 98858 22077, 94923 75398 [V- 6463]

■ 2B/R Duplex Flat 3rd Flr W/F 1640 Sft. Tara Heights Appts. Sirugudi Nagar Nr. SBI Yendada 92 Lakhs. No Brokers. Ph : 95427 44559 [V- 927]

■ Ready to occupy 2BHK 1030sft E & W Facing flats for sale in VMRDA layout pollutions Free Zone & Close to Highway at Tagarapuvalasa. 9866746418 [G-1477]

**HOUSE FOR SALE**

■ Commercial building (3 Floors), 75 Sq.yds. South Facing @ Old ITI Jn. Opp : HP Petrol Bunk, Kancharapalem, Visakhapatnam. No brokers Please. Ct. : 96665 36888, 92466 74844 [V- 1547]

■ పెందుర్తి to కొత్తవలస రోడ్డు చింతలపాలెం మెయిన్ రోడ్డు దగ్గరలో E/F 150 గ॥ సెల్లార్ + 2BHK కొత్త ఇల్లు 60 లక్షలకే అమ్మకం. లోన్ సౌకర్యం. ఫోన్ : 83415 57129 [V- 0033]

■ 4BHK House, 2000 Sft., Ground Floor (Group House), 2 side Road Facing, Corner House for sale. Semi Furnished, With Car Parking, Personal boring. HIG-1, Vikas Nagar, B.C.Road, New Gajuwaka. Ph : 94946 12551, 70754 87482, 85002 66703 [V- 11961]

■ పెందుర్తి – పోలీస్‌స్టేషన్ డౌన్‌లో 150 చ॥గ॥ W/F 40 F రోడ్డుతో 2 ఫ్లోర్ ఇండిపెండెంట్ బిల్డింగ్ అమ్మకం. రెడీటు ఆక్యుపే, లోన్ సౌకర్యం. ఫోన్ : 98498 21992 [V- 0034]

**LEASE / RENT**

■ Commercial / Office Space : 1400 Sft. 43-17-1, 1st Floor, 3rd Lane, Venkataraju Nagar, TSN Colony, Vizag. Cont : 98481 96836 / 94913 34336 [V- 11954]

**PLOT FOR SALE**

■ పరవాడ మండలం, సునపర్తి రోడ్, రావాడ గ్రామంలో 200 గజాలు ఈస్ట్ ఫేసింగ్ వుడా అప్రూవ్డ్ స్థలం అర్జెంటుగా అమ్మకానికి కలదు. ఫోన్ : 99896 01514 [V- 2489]

■ విశాఖ వార్డు పరిధిలో 6 లక్షలకే 111 చ॥ గ॥, 120 బిట్లు 133, 150, అన్ని సైజుల బిట్లు దగ్గరలో ఇల్లులు, బస్సులు, రైతుబజార్ కలవు. డైరెక్ట్ పార్టీస్. ✆ : 73884 14017 [V-786906]

■ VMRDA Approved Plots for Sale Bhogapuram, Kothavalasa, S.Kota, Atchutapuram, SNM Doveloppers Pvt., Ltd. Ph : 77029 23335 [V- 12021]

■ Anandhapuram దగ్గరలో వెంటనే ఇల్లు కట్టుకొనుటకు 200 చ॥గ॥ West Facing, చ॥గ॥ 8500/-, నో మీడియేటర్స్. ✆ 78937 91597, 95422 17999 [V-12034]

■ North Face Plot 311 Sq.yds 40x70 at Chandipuri Colony, Prahaladapuram Gopalapatnam For Sale 2 Cr, Brokers Excuse. Ph: 9959100999 [H-50]

**SITE FOR SALE**

■ **@Bhogapuram Near NH 16 in Gated Community VUDA Site Sale. Ready to Consn. Loan Facility @ Low Rate. Ph : 94923 39953 [V- 6688]

**TO-LET**

■ 3BHK 1768 Sft. E/F Ground Floor, Flat : 101, Car Parking, 24 hrs water, MVV Pallavi Appts, Lawson's bay Colony, Nr. Post Office. Ph : 99497 16276, 82478 75143 [V- 786805]

**CHANGE OF NAME**
I, Jeeru Vanitha, Spouse of No. 16114684K, Hav, Jeeru Ramana, Unit 5 Engr Regt C/o 56 Apo have Changed my name from Vanitha to **Jeeru Vanitha.**

**డాక్యుమెంట్ పోయినది**
విజయనగరం జిల్లా, లక్కవరపుకోట మండలం, కొట్యాడ రెవిన్యూ సర్వే నెం. 238-1,2,3,4,5 రులో గల 0.63 సెంట్ల భూమికి సంబంధించిన డాక్యుమెంట్లు పోయినవి. ఎవరికైనా (డాక్యుమెంట్ నెం. 5817/2019) దొరికిన యెడల దిగువ తెలిపిన ఫోన్ నెంబర్లకు తెలియజేయగలరు.
98485 30643
93468 85405

**Services**

**BUSINESS OFFER**

■ వడ్డీలేని అప్పు (Loan) ప్రొడక్ట్స్ 1600/-తో గాని 4800/-తో గాని మార్కెటింగ్ పనిచేయువారికి స్పాట్‌లో ఆదాయం. మార్కెటింగ్ పనిచేయ(లే)నివారికి ఆంటో, ఇంటో, ఎంటో, కొంత ఆదాయం. ఇది చెయిన్ సిస్టం బిజినెస్ కాదు. ఫోన్ : 63001 72408 [V- 2518]

■ ద్వారకా ఎంటర్‌ప్రైజెస్ పేపర్ ప్లేట్స్ & LED మిషిన్స్‌పై ప్రతినెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు. 9310515624, 8800496710 [G-1468]

**CHANGE OF NAME**

■ Change of Date of Birth. I Kottakota Sunitha W/o Kottakota Venkata Ramana, residing at D No 2-11 / 30. Kameswari Enclave, Visakhapatnam, AP 530041. I have changed my Date of birth from 20 June 1984 (Old DOB) to 30 June 1984 (New DOB) as per affidavit dt 01 May 2024. [WB-5206]

**DOCUMENTS LOST**
I, Yarrarapu Sankara Rao, s/o. (Late) Somayya Residing at : Qr. No: 218 'B', Sector XI Township, Ukkunagaram ,Visakhapatnam 530032, AP. I Have Lost my one empty promissory note with signature on one Rupee Revenue Stamp. Two empty Bank of Baroda CHEQUES with signature both sides. Cheque no's 000033, 000069 while travelling from Visakhapatnam Steel Plant Co & ccp Dept to Sector XI complex Township on 21-04-2024. If found to anyone contact: **83090 15485**

**ASTROLOGY**

■ శ్రీ సాయి దుర్గ జ్యోతిష్యాలయం 8 సం॥ స్థిరంగా వున్నారు. స్త్రీ/పు॥, ప్రేమ, పెళ్ళి, వ్యాపారం, శత్రువు, గ్రహదోషం, వశీకరణ, మీ ఎటువంటి సమస్యకైనా 21 రోజుల్లో పరిష్కారం. SR షాపింగ్ మాల్ ప్రక్కన, కొత్తగాజువాక, ఫోన్: 7702201190. [W-1264950]

**GOLD LOANS**

■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి ఆదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 12047]

**MACHINARY SLAE**

■ RAYMOND 5 Roller & 3 Roller Mill Good condition for sale. Sri Devi Minerals. PH: 9952438688 / 9790798855 / 8667519845 [IA-9348]

**డీలర్స్ కావలెను**

■ ఫుడ్స్ ప్రొడక్ట్స్ కంపెనీకి ఏరియావారీగా డీలర్స్ కావలెను. నో (No) సెక్యూరిటీ డిపాజిట్. ఫోన్ : 63007 35856 [V- 786907]

**Wanted**

■ మా సంస్థలో పనిచేయుటకు టెలికాలర్స్ రిసెప్షనిస్ట్, రిక్రూట్‌మెంట్ మేనేజర్స్, డాక్యుమెంట్ కలెక్షన్ మేనేజర్స్ కావలెను. వయస్సు : 25 సం॥లోపు. జీతం: 20 k to 35 k. భోజనం వసతులు కూడా కల్పించ బడును. ఫోన్: 98855 97973 [V- 786803]

■ Wisdom Valley School, we want Pre Primary and Primary Teachers Female, Anglo Indian Teachers prefered for Nursery and for Marketing experienced PRO's male required, cont : 76608 18283 [V- 786759]

■ ఇండిపెండెంట్ హౌస్‌లో పనిచేయుటకు వాచ్‌మేన్ Family తో కావలెను. మంచి జీతం, వసతి ఇవ్వబడును, విశాఖపట్నం. ఫోన్ : 99851 95900 [V- 3883]

■ Wanted Marketing Executives - 5 Nos, Office Assistants - 2 Nos (boys) for Homeloan purpose. Abhi Associates. Ph : 91331 22299 [V- 780439]

■ ఫ్రూట్ జ్యూస్ మాస్టర్ కావలెను. అక్కయ్యపాలెం పోర్టు స్టేడియంలో ప్రముఖ ఫ్రూట్ జ్యూస్ సెంటర్‌లో పనిచేయుటకు అనుభవజ్ఞుడైన మాస్టర్ కావలెను. 8074763445 / 9512211135 [H-787849]

■ Wanted (Male / Female) Experienced Marketing Executives, part time or full time. Contact : 93465 19358 [V- 2516]

■ Wanted office Assistant with Computer knowledge. Work at 104 area, Marripalem. Contact : 84989 55446, 70084 61445 [V- 11975]

■ సెక్యూరిటీ గార్డులు కావలెను (స్త్రీ/పురు॥) సాగర్‌నగర్ / దాబాగార్డెన్స్ & జగదాంబ ఏరియాలకు. జీతము : 12,000/- నుండి 14,000/- వరకు. సంప్ర : 96032 16460 / 81795 52684 [V- 3073]

■ Wanted Business Executive graduate (M/F) for well established company in Northern Andhra, good salary / incentive +4 Wheeler travel allowance. Ph : 94932 44471, 93969 72239 [V- 1976]

■ Wanted Field service Technician (10th, Inter, ITI) for Aqua Guard Company. Two Wheeler must, age 18 to 35. Ph : 93967 76650 / 98667 07094 [V- 12024]

■ అనకాపల్లి శ్రీ సూర్య స్కూల్‌లో వర్క్ చేయుటకు నర్సరీ - 10th all subjects టీచర్స్ Office - Staff, PRO's, డ్రైవర్స్ కావలెను. Ph: 8374205062, 9966776648 [C-800209]

■ పెట్టుబడి లేకుండా నిత్యావసర వస్తువులతో ఇంటినుండి Smart Mobile తో నెలకి (10,000/- – 30,000/- సంపాదన) M/F Age : 18-60 + కాల్ & వాట్సప్. ఫోన్ : 99851 95245 [V- 3734]

■ NBFC / బ్యాంకింగ్‌లో వర్క్ చేయుటకు టెలీకాలర్స్ (F) Exp : 1 Yr. MS Office రావాలి & Recovery Executives (M) కావలెను. ఫోన్ : 95812 82238, 81250 26778 [V- 823781]

■ S. కోట కన్నా ముందుగల బొద్దాం వద్ద రిసార్ట్‌లో వాచ్‌మేన్‌గా పనిచేయుటకు ఫ్యామిలీ (భార్య, భర్తలు) కావలెను. మంచి జీతం + ఇల్లు ఇవ్వబడును. ఫోన్: 91547 88788, 87901 92999 [V-12020]

■ విశాఖపట్నం నందు లాడ్జి & రెస్టారెంట్‌లో పనిచేయుటకు బెల్‌బాయ్స్, వెయిటర్స్ & హౌస్ కీపింగ్ (F) కావలెను. సంప్రదించండి. ఫోన్ : 92462 34599 [V- 0050]

■ వైజాగ్‌లో పేరు పొందిన ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు 30 సం॥ పై బడిన M/F, Housewifes, Rtd. Persons, Managers గా పనిచేయుటకు కావలెను. Salary + Insentive. Cont : 95500 97707 [V- 12005]

■ Wanted Teachers from 1) LKG to 5th - English, Hindi, Maths (English Medium) 2) 6th to 10th - Hindi, Maths, Social, Physical Science (English Medium) 3) Lady Front Office Clerk with Hindi, Computer Knowledge Must. N.T. School, 80 Feet Road, Akkayyapalem, Visakhapatnam-530 016. Ph : 99590 94720, 93987 09459 [V- 2501]

■ మీరు ఉన్న చోటు నుండి డిజిటల్‌గా వర్క్ చేస్తూ ప్రముఖ గ్లోబల్ కంపెనీలో అధిక ఆదాయం సంపాదించవచ్చు. (పార్ట్ / ఫుల్ టైం) 100% ఎటువంటి ఫీజులు ఉండవు. సంప్ర : 97015 05819 [V-823787]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్‌నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీ : 18K. Ph: 9640400073, 9160900024 [HA-100]

■ గృహిణులకు శుభవార్త: ఇంటి వద్ద నుండే కంప్యూటర్ శిక్షణ పొంది, ప్రముఖ సంస్థలలో Work From Home ఉద్యోగాలు సాధించండి. Ph: 9063782378/ 9063601737 [HA-1106]

■ వైజాగ్‌లో (బస్టాండ్ దగ్గర) ప్రముఖ రెస్టారెంట్ నందు పని చేయుటకు మంచి (ఎక్కువ) అనుభవం కల అభ్యర్థులు కావలెను. Executive చెఫ్ (Main చెఫ్), స్టోర్ మేనేజర్ & కిచెన్ మేనేజర్, రిసెప్షనిస్ట్, Food సూపర్‌వైజర్స్. Experience లేనివాళ్ళు దయచేసి Call చేయవద్దు. No chance. ఇంటర్వ్యూలు శని, ఆదివారం మాత్రమే. ✆ 76600 04098 [B-1264284]

■ మీ ప్రాంతంలో పనిచేయుటకు టీచర్స్ కావలెను. ఉచిత ట్రైనింగ్ ఇవ్వబడును. ఎటువంటి రుసుము లేదు. Whatsapp. 7013518449 [G-8793]

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 9948666206,9573633520. [M-1233978]



**గమనిక**
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పాలన సాగించిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వం 'విశాఖ ఉత్తర'ను.. ఉత్తమ నియోజకవర్గంగా మార్చింది. గడిచిన ఐదేళ్లలో సుమారు రూ.435 కోట్ల వ్యయంతో డ్రెయిన్లు, కల్వర్టులు, పార్కులు, బస్ షెల్టర్లు, ఓపెన్ జిమ్స్, వాకింగ్ ట్రాక్స్, రోడ్ల విస్తరణ, ప్రధాన కూడళ్ల బ్యూటిఫికేషన్, శ్మశాన వాటికల అభివృద్ధి, వంతెనలు, పాఠశాలల ఆధునికీకరణ, కొత్త ఆరోగ్య కేంద్రాల నిర్మాణం.. ఇలా అన్ని రంగాల్లో మోడల్‌గా తీర్చిదిద్దింది. అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందజేసి.. వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచింది. శరవేగంగా నిర్మిస్తున్న ఇనార్బిట్ మాల్ నియోజకవర్గానికే తలమానికంగా మారనుంది. – సీతంపేట


అక్కయ్యపాలెం వద్ద ఏర్పాటు చేసిన బస్‌బే

# ఉత్తర ప్రగతి

## ఐదేళ్లలో 'విశాఖ ఉత్తర'లో అభివృద్ధి పరవళ్లు

సాక్షి ఫోకస్

- మౌలిక వసతుల కల్పనపై జనం హర్షం
- 'సంక్షేమం'తో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు
- నియోజకవర్గానికే తలమానికంగా ఇనార్బిట్ మాల్



రైల్వే న్యూకాలనీ జంక్షన్


చూడముచ్చటగా గురుద్వారా - ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్డు


సీతమ్మధార నార్త్ ఎక్స్‌టెన్షన్‌లో అద్భుతంగా తీర్చిదిద్దిన స్నేపర్ పార్కు


పోర్టు ఆస్పత్రి రోడ్డు


అక్కయ్యపాలెం మహారాణిపార్లర్ జంక్షన్


శరవేగంగా నిర్మిస్తున్న ఇనార్బిట్ మాల్

### సుందరంగా రోడ్లు

నియోజకవర్గంలో రూ. 54.68 కోట్లతో బీటీ రోడ్లు, రూ.40.67 కోట్లతో సీసీ రోడ్లు నిర్మించింది. రూ.38.46 కోట్లతో కాలువలను ఆధునికీకరించింది. రూ.20.36 కోట్లతో రోడ్ కమ్ డ్రెయిన్లు నిర్మించింది. రూ.21.87 కోట్లతో ఎస్‌డబ్ల్యూ డ్రెయిన్స్ నిర్మాణం చేపట్టింది. గెడ్డల్లో పూడికలు తొలగించి రిటైనింగ్ వాల్స్ నిర్మించి రక్షణ చర్యలు చేపట్టింది. కొండవాలు ప్రాంతాల్లో మెట్ల మార్గాలు, రహదారులు అభివృద్ధి చేసింది.

- రూ.4 కోట్లతో మాధవధార బస్టాప్ నుంచి మారియట్ హోటల్ జంక్షన్ వరకు 1.75 కి.మీ పొడవైన రహదారిని అభివృద్ధి చేసింది.
- ఊర్వశి కూడలి నుంచి న్యూ శ్రీనివాసనగర్(బర్మా క్యాంప్ రోడ్డు) వరకు రూ.1.98 కోట్ల వ్యయంతో 1.65 కి.మీ మేరకు విస్తరించింది.
- పాలిటెక్నిక్ కళాశాల నుంచి ఎన్జీజీవోస్ కాలనీ వరకు 900 మీటర్ల నిడివి గల రోడ్ విస్తరణ పనులు పూర్తయ్యాయి. ఇందు కోసం 8.76 కోట్లు ఖర్చు చేసింది.
- రూ.12 కోట్ల వ్యయంతో 1.67 కిలో మీటర్ల మేర అక్కయ్యపాలెం మెయిన్‌రోడ్‌ను విస్తరించింది.
- రూ.12.50 కోట్ల వ్యయంతో అల్లూరి సీతారామరాజు విగ్రహం నుంచి మారియట్ హోటల్ వరకు 1.70 కి.మీ రహదారిని 80 అడుగుల మేర విస్తరించింది.
- రూ.60 కోట్ల వ్యయంతో నరసింహనగర్ మెయిన్‌రోడ్ నుంచి మాధవధార బస్టాప్ వరకు 4.65 కిలోమీటర్ల పొడవైన రహదారిని 80 అడుగుల మేర విస్తరించింది.


తాటిచెట్లపాలెం ఏఎస్సార్ నగర్‌లోని టిడ్కో గృహ సముదాయం

### ఆకర్షణీయంగా బస్‌బేలు

'ఉత్తర'లో రూ.2.48 కోట్ల వ్యయంతో గురుద్వారా కూడలి, అక్కయ్యపాలెం కూడలి వద్ద రెండు వైపులా, పోర్టు ఆస్పత్రి కూడలి వద్ద నార్త్ రోడ్, సౌత్ రోడ్ వైపు.. మొత్తం ఐదు బస్‌బేలు ఏర్పాటు చేసింది. ఇక్కడ స్త్రీ, పురుషులకు వేర్వేరుగా మరుగుదొడ్లు నిర్మించింది.


భవానీగార్డెన్స్‌లోని యూపీహెచ్‌సీ

### చెంతకే వైద్యం

2019 నాటికి నాలుగు ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాలు ఉండగా.. వీటిని రూ.40 లక్షల వ్యయంతో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం యూపీహెచ్‌సీలుగా అభివృద్ధి చేసింది. రూ.4.26 కోట్ల వ్యయంతో కొత్తగా మరో ఏడు యూపీహెచ్‌సీలను నిర్మించింది. మరో ఏడు అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లను నిర్మించి అందుబాటులోకి తీసుకొచ్చింది. 43వ వార్డు దాడి రామ్మూర్తి కల్యాణ మండపంలో రూ. 23.88 లక్షలతో, 50వ వార్డు మురళీనగర్‌లో రూ.42 లక్షలతో, 53వ వార్డు శివనగర్‌లో 99.98 లక్షలతో, 54వ వార్డు ఐటీఐ జంక్షన్ సమీపంలో భవానీగార్డెన్స్‌లో రూ.106.5 లక్షలతో, 48వ వార్డు జై భారత్‌నగర్‌లో రూ.106.5 లక్షలతో, 49 వార్డు ఏఎస్ఆర్ నగర్‌లో రూ. 99.9 లక్షలతో కొత్తగా యూపీహెచ్‌సీలను నిర్మించింది.

### ఆహ్లాదకరంగా పార్కులు

విశాఖ ఉత్తరలో రూ.4.01 కోట్లతో పార్కుల అభివృద్ధి జరిగింది. జీవీఎంసీ 14వ వార్డు సీతమ్మధార బాలయ్యశాస్త్రి లే అవుట్‌లో రూ.2.5 కోట్ల వ్యయంతో స్నేపర్ పార్కును అభివృద్ధి చేసింది. ఈ పార్కులో నాలుగు వాకింగ్ ట్రాక్‌లు, సీతాకోక చిలుకల ఉత్పత్తి కేంద్రం, పిల్లల ఆట స్థలం, రెయిన్ షెల్టర్లు, యోగా, ధ్యాన కేంద్రాలు, యాంఫీ థియేటర్, నీటి సరఫరా, బిందు సేద్యం వంటి సౌకర్యాలు కల్పించింది. జీవీఎంసీ 43వ వార్డు శ్రీనివాసనగర్‌లో శిథిలమైన చిల్డ్రన్ పార్కును రూ.10 లక్షల వ్యయంతో ఆధునికీకరించింది. ఈ పార్కులో ఓపెన్ జిమ్, పిల్లల ఆట పరికరాలు ఏర్పాటు చేసింది. జీవీఎంసీ 51వ వార్డులో సిద్ధార్థ పార్కును కొత్తగా అభివృద్ధి చేసింది. 49, 53 వార్డులోని పలు పార్కుల్లో మౌలిక సదుపాయాలు, ప్రహరీలు, ఆట వస్తువులను సమకూర్చింది.

### ఉపాధికి ఊతం

కైలాసపురం రోడ్ పోర్టు క్వార్టర్స్ వద్ద రహేజా గ్రూప్ ఆధ్వర్యంలో 17 ఎకరాల విస్తీర్ణంలో ఇనార్బిట్‌మాల్, ఐటీ టవర్, మెగా కన్వెన్షన్ సెంటర్ నిర్మాణం జరుగుతోంది. దీని వల్ల 15 వేల మందికి ఉద్యోగాలు లభిస్తాయి. పరోక్షంగా మరో 20 వేల మందికి ఉపాధి లభిస్తుంది.

- కంచరపాలెం ఇండస్ట్రీయల్ ఎస్టేట్ ప్రాంతంలో ఎ.ఎస్.ఎన్ మెగా మాల్ ద్వారా 1500 మందికి ఉపాధి కలుగుతుంది.
- గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా రూ.12.40 కోట్ల నిధులతో మౌలిక సదుపాయాలు కల్పించారు.
- విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం రూ.24 కోట్లతో నూతన సబ్ స్టేషన్లను అభివృద్ధి చేశారు.
- నియోజకవర్గంలో జూనియర్, డిగ్రీ కళాశాల మంజూరయ్యాయి.
- సీతమ్మధార, నరసింహనగర్, కంచరపాలెం రైతుబజార్లను ఆధునికీకరించారు.
- నియోజకవర్గంలో 24 గంటలూ నీటి సరఫరా కోసం కోట్లాది రూపాయల వ్యయంతో ప్రత్యేక పైపులైన్ పనులు జరుగుతున్నాయి.
- రూ. 3.09కోట్లతో 17 వార్డుల్లోని శ్మశాన వాటికలను అభివృద్ధి చేశారు.

### ప్రతీ పార్కులో ఓపెన్ జిమ్

కరోనా తర్వాత ప్రతి ఒక్కరికీ ఆరోగ్యం, వ్యాయామంపై శ్రద్ధ పెరిగింది. ఈ నేపథ్యంలో ప్రతీ వార్డులో ప్రభుత్వం ఓపెన్ జిమ్స్, వాకింగ్ ట్రాక్‌లను అభివృద్ధి చేసింది. ముఖ్యంగా సత్యం సెంటర్ నుంచి ఆర్అండ్‌బీ వరకు హైవేకు రెండు వైపులా గ్రీన్ బెల్ట్ ప్రాంతంలో వాకింగ్ ట్రాక్‌లను ఏర్పాటు చేసింది. 25వ వార్డు సత్యం కూడలి వద్ద గ్రీన్‌బెల్ట్ ప్రాంతంలో వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్ నిర్మించింది. 26వ వార్డు శాంతిపురంలో పార్కులో ఓపెన్ జిమ్, 43వ వార్డు శ్రీనివాసనగర్ చిల్డ్రన్ పార్కులో ఓపెన్ జిమ్, 44వ వార్డు అబిద్‌నగర్ గ్రీన్‌బెల్ట్‌లో వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, 46వ వార్డు సంజీవ్‌కాలనీలో ఓపెన్ జిమ్, 55వ వార్డు ధర్మానగర్‌లో ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్, 54వ వార్డు ఊర్వశి కూడలిలో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసింది. 49 వార్డులో వైశాఖీ పార్కు, వైభవ్ పార్కు, హరిత పార్కు, వాకర్స్ పార్కు, బృందావన పార్కు, తెన్నేటినగర్ పార్కుల్లో ఓపెన్ జిమ్స్ నిర్మించింది. 53వ వార్డు జాకీర్‌హుస్సేన్ నగర్‌లో ఓపెన్ జిమ్, ఎఫ్‌సీఐ పార్కులో ఓపెన్ జిమ్, 51వ వార్డులో సిద్ధార్థ పార్కు, జీవీఎంసీ పార్కు, ఈస్ట్ పార్కు, ఎంఎస్ఆర్ పార్కుల్లో ఓపెన్ జిమ్స్, ఈస్ట్ పార్కు, ఎంఎస్ఆర్ పార్కుల్లో వాకింగ్ ట్రాక్‌ను అభివృద్ధి చేసింది. సెంట్రల్ పార్కు, వెస్ట్ పార్కు, పద్మావతి పార్కు, సౌత్ పార్కుల్లో ఓపెన్ జిమ్స్, వాకింగ్ ట్రాక్, 45వ వార్డు తాటిచెట్లపాలెం హైవే పక్కన రామచంద్రానగర్‌లో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసింది.




### అందరికీ సంక్షేమం

ఐదేళ్లలో నియోజకవర్గంలో కుల,మత, రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందాయి.

| పథకం పేరు | లబ్ధిదారులు | విలువ (రూ.కోట్లలో) |
|---|---|---|
| టిడ్కో గృహాలు | 7,113 | 355 |
| ఇళ్ల పట్టాలు | 27,995 | 1979.70 |
| జగనన్న ఇళ్ల నిర్మాణ వ్యయం | 27,995 | 503.91 |
| జీఎల్‌సీ హౌసింగ్ | 221 | 3.97 |
| వైఎస్సార్ పింఛన్ కానుక | 19,225 | 247 |
| వైఎస్సార్ కాపునేస్తం | 1,185 | 2.81 |
| జగనన్న అమ్మ ఒడి | 25,804 | 129.06 |
| జగనన్న విద్యాదీవెన | 20,834 | 69.88 |
| జగనన్న వసతి దీవెన | 12,616 | 14.19 |
| వైఎస్సార్ వాహనమిత్ర | 3,858 | 9.40 |
| వైఎస్సార్ చేదోడు | 2759 | 4.84 |
| వైఎస్సార్ చేయూత | 11,589 | 52.15 |
| జగనన్న తోడు | 3,270 | 66.39 |
| వైఎస్సార్ ఆసరా | 37,136 | 106.73 |
| వైఎస్సార్ సున్నా వడ్డీ | 42,893 | 9.79 |
| ముఖ్యమంత్రి సహాయనిధి | 318 | 3.2 |
| వైఎస్సార్ మత్స్యకార భరోసా | 328 | 0.51 |
| వైఎస్సార్ లా నేస్తం | 27 | 0.16 |
| అర్చక, పాస్టర్, మౌలానాలు | 87 | 0.26 |
| ఈబీసీ నేస్తం | 609 | 0.91 |

వీటితో పాటు 54,902 మందికి రైస్ కార్డులు, ఆరోగ్యశ్రీ, ఆరోగ్య ఆసరా, వైఎస్సార్ కల్యాణమస్తు, షాదీ తోఫా, వైఎస్సార్ నవోదయం, వైఎస్సార్ బీమా, వైఎస్సార్ కంటి వెలుగు, ఫ్యామిలీ డాక్టర్, జగనన్న గోరుముద్ద, సంపూర్ణ పోషణ, జగనన్న ఆరోగ్య సురక్ష వంటి ఎన్నో పథకాలను వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేసి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచింది.

### సంక్షేమం.. అభివృద్ధి



మునుపెన్నడూ లేని విధంగా గడిచిన ఐదేళ్లలో ఉత్తర నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందింది. రూ.435 కోట్ల వ్యయంతో [illegible], బస్ సెల్టర్లు, స్కూళ్లు, ఆస్పత్రులను ప్రభుత్వం అభివృద్ధి [illegible] అభివృద్ధి, సంక్షేమం కోసం రూ.3467.76 కోట్లు వెచ్చించింది. అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అమలు, ప్రతీ వార్డులో [illegible]

ఇప్పటికే సరా ప్రభుత్వం చేసిన ఖర్చు రూ.2.8 కోట్లు
2019 నాటికి ఉన్న ఆరోగ్య కేంద్రాలు 4
వీటి ఆధునికీకరణకు చేసిన ఖర్చు రూ.40 లక్షలు

– కె.కె.రాజు, వైఎస్సార్ సీపీ ఉత్తర ఎమ్మెల్యే అభ్యర్థి

### పాఠశాలలకు కొత్త రూపు

గడిచిన ఐదేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చింది. నాడు –నేడులో భాగంగా నియోజకవర్గంలోని 15 పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేసి మౌలిక సదుపాయాలు కల్పించింది. రూ.3.87 కోట్లతో అదనపు తరగతి గదుల నిర్మాణం, పాత భవనాల మరమ్మతులు, మౌలిక సదుపాయాల కల్పన, ఆర్వో వాటర్ ఇలా అన్ని విధాలుగా ఆధునికీకరించింది. స్మార్ట్ సిటీస్ ప్రాజెక్ట్ కింద రూ.2.17 కోట్ల వ్యయంతో అక్కయ్యపాలెం ఎన్జీజీవోస్ కాలనీలోని జీవీఎంసీ ప్రాథమిక పాఠశాలను లెర్నింగ్ బేస్డ్ స్మార్ట్ స్కూల్ క్యాంపస్‌గా తీర్చిదిద్దింది.



| | |
|---|---|
| 'ఉత్తర'లో ప్రభుత్వ పాఠశాలలు | 20 |
| నాడు–నేడులో అభివృద్ధి చేసిన పాఠశాలలు | 15 |
| నాడు–నేడులో భాగంగా చేసిన ఖర్చు | 3.87 కోట్లు |
| స్మార్ట్ సిటీస్ కింద చేసిన ఖర్చు | 2.17 కోట్లు |
| 2019లో ప్రభుత్వ విద్యార్థుల సంఖ్య | 5,433 |
| ప్రస్తుతం ప్రభుత్వ విద్యార్థుల సంఖ్య | 6,437 |

### చేసింది సున్నా..



పెనుమత్స విష్ణుకుమార్ రాజు 2019 ఎన్నికల్లో ఓటమి అనంతరం ప్రజలకు దూరంగా ఉన్నారు. 2014–19 మధ్య ఉత్తర ఎమ్మెల్యేగా పనిచేసిన సమయంలో కూడా నియోజకవర్గాన్ని పట్టించుకున్న పాపానపోలేదు. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదు. ఒక్క ప్రత్యేక ప్రాజెక్టు, ఉపాధి కల్పించే సంస్థలు, విద్యాసంస్థలు, కళాశాలలు, ఆసుపత్రులు ఏర్పాటుకు కృషి చేయలేదు. నియోజకవర్గానికి 4,500 వరకు టిడ్కో ఇళ్లు మంజూరైతే సుమారు 32 వేల మంది చేత డీడీలు కట్టించి మహిళలను మోసం చేశారు. 2019 ఎన్నికల్లో పోటీ చేసి జనసేన కంటే వెనుకబడి నాల్గవ స్థానంతో సరిపెట్టుకున్నారు. ఎన్నికల్లో పరాజయం కావడంతో తెరమరుగయ్యారు. కరోనా సమయంలో నియోజకవర్గం ప్రజలకు ముఖం చాటేశారు.

# మమ్మల్ని ఒడ్డెక్కించిన జెగన్‌ని మర్సిపోం..!

రచ్చబండ


పెదజాలరిపేట తీరంలో బోట్లపై మత్స్యకారుల ముచ్చట్లు

- ఆయన వల్లే మా బతుకులికి బరోసా
- యాట సాయం పెంచినారు
- 50 యాల్లకే పెన్సను ఇత్తన్నారు
- గవిర్మెంటు బళ్లోకి పిల్లల్ని పంపుతన్నాం
- కొత్త పోర్టులొత్తే మా పిల్లోల్లకి పనులు దొరుకుతాయి
- సెంద్రబాబు ఏం సేసేడని ఆయన్ని నమ్ముతాం?
- విశాఖ పెదజాలరిపేట 'రచ్చబండ'లో మత్స్యకారుల మనోభావాలు

సాక్షి, విశాఖపట్నం : రోజూ వేకువజామునే వేటకెళ్లి వచ్చాక సాయంత్రం వేళ వారంతా బోట్లపై కూర్చుని పిచ్చాపాటి మాట్లాడుకుంటారు. ప్రస్తుతం ఎన్నికల సమయం కావడంతో రోజూ రాజకీయాలపై చర్చించుకుంటున్నారు. ఈసారి ఎన్నికల్లో ఎవరికి ఓటేయాలన్న దానిపై సమాలోచనలు చేసుకుంటున్నారు. ఇలా శనివారం సాయంత్రం పెదజాలరిపేట సముద్రతీరంలో కొంతమంది మత్స్యకారులు సమావేశమయ్యారు. ఈ ఐదేళ్ల జగన్ పాలనలో ఒనగూరిన ప్రయోజనాలు, అమలవుతున్న సంక్షేమ పథకాల గురించి ప్రస్తావనకు వచ్చాయి. 'ఉప్పుడు గవర్మెంటు సూల్లు కూడా కాన్వెంటుల్లా మార్సేసేరు. అంతుకని మనోల్లు సేలామంది గవర్మెంటు బళ్లోకే ఆల్ల పిల్లల్ని పంపుతునారు. అంతేకాదు.. బళ్లోకి పంపితే అమ్మ ఒడి కింద 17 ఏలు కూడా ఇత్తనారు. సెంద్రబాబు టైంలో రెండు నెలలు యాట ఆపేసినప్పుడు నాలుగేలు ఎప్పుడో ఇచ్చీవోరు. దానికాసం కాల్లరిగేలా జేడీ ఆపీసు సుట్టూ తిరిగీవోల్లం. జెగనొచ్చాక మచ్చకార బరోసా కింద దాన్ని 10 ఏలుకి పెంచినాడు. అదీ ఎంటనే వొచ్చేత్తంది. మనలో యాబయ్యేల్లు వొచ్చినోడికి మూడేలు పెన్సను ఇత్తనారు. సేయూతలో 18,750 వత్తంది. యాటకెల్లి ఎవరైనా సచ్చిపోతే గత పెబుత్వంలో 5 లచ్చలిచ్చీవోరు. ఇప్పుడు దాన్ని జెగన్ పది లచ్చలకు పెంచేరు కదా? మొన్నామజ్జిన ఆర్బర్లో బోట్లు తగలడిపోతే ఎంత సాయం సేసేడు? యంటనే బోటు వోనర్లకి లచ్చలకు లచ్చలిచ్చి ఆదుకున్నాడు. సేపలేట కిట్టక దేశాలంట వొలస పోకండా కొత్తగా మనకి దగ్గిర్లోనే ఆర్బర్లు, పోర్టులు కడతన్నారంట. అయ్యొత్తే మన పిల్లల్నాటికి ఉద్యోగాలొత్తాయి. పనులూ దొర్కుతాయి. ఇలాటి సదుపాయాలన్నీ మనకి ఈ జెగన్ గవర్మెంట్లోనే వత్తనాయి. అంతుకే మల్లీ ఆయన్ని గెలిపించుకుంతేనే ఈ పదకాలన్నీ వత్తాయి. లేకపోతే పోతాయి. సెంద్రబాబు సేలా ఆమీలిత్తనాడు గాని అయ్యన్నీ సేత్తాడా ఏటి?' అంటూ తమ పడవలనే రచ్చబండగా చేసేకునే వీరు చర్చించుకోవడం అటుగా వెళ్లిన 'సాక్షి'కి కనిపించింది. తమను కష్టాల కడలి నుంచి ఒడ్డున పడేసిన వైఎస్ జగన్ మేలును మరిచిపోమని, మళ్లీ ఆయనకే ఓటేసి గెలిపించుకుంటామని స్పష్టం చేశారు. మత్స్యకారుల మనోభావాలు వారి మాటల్లోనే..

### యాబై ఏల్లు రాగానే పెన్సనొచ్చింది..



నేను యాబై ఏల్లొచ్చేదాకా సేపలేటకెల్లేను. నాలుగేళ్లు నాకు మచ్యకార బరోసా కింద ఏటా పదేసి ఏలు వచ్చీది. ఆర్నెలలకు కిందటే నాకు యాబై ఏల్లొచ్చాయి. అప్పట్నుంచి నాకు నెలకు మూడు ఏల పెన్సను ఇత్తనారు. నా బదులు నా కొడుకు సేపలేటకెల్తనాడు. ఆడికి పది వేలు బరోసా వత్తంది. జగన్ చేత్తన్న మేలుతో మా కుటుంబం ఆనందంగా ఉంది.

– చింతపల్లి వీర్రాజు, మత్స్యకారుడు, పెదజాలరిపేట

### ఎంతో అబివద్ది సేసేరు..



మా పెదజాలరిపేటలో జెగన్ పెబుత్వం వొచ్చేక సాలా అబివద్ది జరిగింది. మా ఎమ్మెల్యే ఎలగపూడి రామకష్ణబాబు 15 ఏళ్లలో చేయలేనిది ఎంపీ ఎంవీవీ సత్తనారాయణ ఏడాది కాలంలో సేసి సూపించేరు. ఎంపీ నిదుల్తో మా పేటలో 30 లచ్చల్తో ఏసీ ఆదునిక కల్యాణ మండపం, 50 లచ్చల్తో రెండు కమ్యూనిటీ ఆళ్లు కట్టించేరు. కోటి రూపాయల్తో రోడ్లు ఏయించేరు. రెండు కోట్లతో వలలు అల్లుకోడానికి మూడు సెడ్లకు సెంకుత్తాపన సేసేరు. మాకే కట్టం వచ్చినా ఎంవీవీ వచ్చి వాల్తారు. ఈసారి ఎమ్మెల్యేగా ఎంవీవీని, ముక్యమంత్రిగా జెగన్‌ని గెలిపించుకుంతం.

– ఓడమొదలు గుర్నాథరావు, మత్స్యకారుడు

### మంచి సేసేడు కాబట్టే మా ఓటు జగన్‌కే..



మా మత్స్యకార్లకి జగన్ చాలా మేల్జేసేడు. వేట లేని రెండు నెలలకు చెంద్రబాబు టైంలో కొన్నేళ్లు 2 వేలు, ఆ తర్వాత 4 వేలు కొంతమందికే ఈచ్చీవోరు. అదీ ఆర్నెల్లకో, ఏడాదికో పడేది. జగనొచ్చాక దాన్ని పదివేలు సేసి ఎంటనే ఇచ్చేత్తనాడు. నా కూతురికి అమ్మ వొడి కింద పెతీ సంవత్సరం 15 వేలు వత్తంది. ఇన్నాల్లూ మొగకుర్రోడు పుడితే ఊహ రాగానే మాతో సంద్రంలోకి యేటకు తీస్కుపోయేవోల్లం. సదువు, సంద్యలకంటే మాకు యాటే ముక్యం. జగన్ సీఎం అయ్యేక సదువుకోడానికి పుస్తకాలు, బేగులు, పోన్లు (ట్యాబ్), పెద్ద సదువులికి సొమ్ములు ఇత్తనాడు. జగన్ వల్లే మా మచ్యకారుల్లో మార్పొచ్చింది.

– చింతపల్లి అయ్యప్ప, పెదజాలరిపేట

### సెంద్రబాబువి అమలు కాని ఆమీలు..



సెంద్రబాబుకి గెలుత్తానన్న నమ్మకం లేదు. అంతుకే ఆయన అమలు కాని ఆమీలిత్తనాడు. ఆయనిచ్చే ఆమీలు తీర్చడానికి ఎన్ని లచ్చల కోట్లు కావాల? ఎక్కడ్నుంచి తెత్తాడు? సెంద్రబాబు మాటల్ని గాని, ఆమీల్ని గాని ఎవరూ నమ్మే పరిచ్చితి లేదు. జెగన్ మాటిచ్చేడంటే అమల్జేసి తీరతాడు. ఈ ఐదేళ్లలోనూ అదే సూసేం. అందుకే జెగనంటే మా అందరికీ నమ్మకం.

– పొట్టి అప్పన్న, మత్స్యకారుడు, పెదజాలరిపేట

### పోర్టులు, హార్బర్లతో మత్స్యకార్లకు మేలు



వైఎస్ జగన్ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో కొత్తగా పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు ఏర్పాటవుతున్నాయి. ఇవి అందుబాటులోకి వస్తే మత్స్యకారుల వలసలు చాలావరకు తగ్గిపోతాయి. అంతేకాదు.. మత్స్యకార యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. జగన్ సీఎం అయ్యాక మత్స్యకారుల్లో అక్షరాస్యత శాతం బాగా పెరిగింది. ప్రతి ఇంట్లోనూ తమ పిల్లలను విధిగా బడికి పంపుతున్నారు. జగన్ ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడం వల్ల అందరితో పాటు మత్స్యకారుల్లోనూ నమ్మకం పెరిగింది. చంద్రబాబు ఎన్ని హామీలిచ్చినా నమ్మే పరిస్థితిలో లేరు.

– తెడ్డు శంకర్, కార్యదర్శి, ఫిషర్‌మెన్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్, పెదజాలరిపేట

### మీకు తెలుసా?

## మన ఓటు మనం చూడొచ్చు

ఏడు సెకన్ల వరకే అవకాశం



యలమంచిలి రూరల్ : ఎన్నికల సంఘం పారదర్శకతకు పెద్దపీట వేసి జవాబుదారీగా నిలవాలని నిర్ణయించింది. ఈవీఎంలకు ముందు ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్ వాడితే ఓటరు తాను ఎవరికి ఓటు వేశాడో స్పష్టంగా తెలిసేది. ఈవీఎంలు వచ్చాక ఆ వెసులుబాటు పోయింది. అనంతర కాలంలో ఓటరు తాను వేసిన ఓటు సంబంధిత వ్యక్తికే పడిందా లేదా తెలుసుకునేందుకు ఎన్నికల సంఘం వీవీప్యాట్ (ఓటర్ వెరిఫయబుల్ పేపర్ ఆడిట్ ట్రయల్)ను ప్రవేశపెట్టింది. ఓటరు ఓటు వేయగానే వీవీప్యాట్‌లో చూసుకోవాలి. ఇది అభ్యర్థి క్రమ సంఖ్య, పేరు, గుర్తును ముద్రిస్తుంది. ఆ పేపరు ఏడు సెకన్లు మాత్రమే కనిపిస్తుంది. తర్వాత దానంతటదే వీవీప్యాట్‌లోని బాక్సులో పడిపోతుంది. దీన్ని తొలిసారిగా 2013 సెప్టెంబరులో నాగాలండ్‌లో గల నోక్సె అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రయోగాత్మకంగా అమలు చేశారు. తదుపరి అదే ఏడాది మిజోరాం అసెంబ్లీ ఎన్నికల్లో 10 నియోజకవర్గాల్లో వినియోగించారు. 2014 సార్వత్రిక ఎన్నికల్లో 8 లోక్‌సభ స్థానాల్లో, 2017 గోవా అసెంబ్లీ ఎన్నికల్లో పూర్తిస్థాయిలో వినియోగించారు. ఈ యంత్రాలను సీల్ చేసే పేపర్, స్ట్రిప్ సీల్ తదితరాలను నాసిక్ ప్రింటింగ్ ప్రెస్ మాత్రమే తయారు చేస్తుంది.